Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్చుదాం..




epaper.telanganaveena.com | 26 గురువారం, డిసెంబర్ 2024 | సంపుటి :2 | సంచిక: 93 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

### కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానం తీసుకొస్తున్నం: భట్టి

**హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):**



హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయ స్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లు, 2027-28లో 20,968 మెగావాట్లు, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2024పై వచ్చే నెల 3న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాటాదారుల సమావేశం నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు.

## అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత లేదు

### అల్లు అర్జున్ విషయంలో ఏదో మతలబు ఉంది: బండి

**హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):**



అంబేడ్కర్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ నేతలకు లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. 'ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి తాళాలు వేశారు. ఆయన చరిత్ర తెలిపేలా ఉన్న గదుల్లోకి వెళ్లనివ్వడం లేదు. సీఎం హోదాలో రేవంత్‌రెడ్డిఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదు. భాజపా ఒత్తిడి మేరకు గత భారాస ప్రభుత్వం ఆ విగ్రహ నిర్మాణం పూర్తి చేసింది. అంబేద్కర్‌కు సంబంధించిన పంచ తీర్థాలను రాహుల్ గాంధీ దర్శనం చేసోవాలి. అల్లు అర్జున్ ఎపిసోడ్ వెనక చాలా అనుమానాలు వస్తున్నాయి. సినీ పరిశ్రమ ఆంధ్రాకు పోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీ ఆంధ్రాకు తరలివెళ్తే తెలంగాణకే నష్టం. మంత్రులు, కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుకుండా వారి అధిష్ఠానం అదుపులో పెట్టాలని బండి సంజయ్ అన్నారు.

## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**



ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటించడచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

# మాది పేదల ప్రభుత్వం

### -పేదలకు అనుకూలంగా నిర్ణయాలు-మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్ వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు





**మెదక్,డిసెంబర్25 (తెలంగాణ వీణ):**

వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయిం చామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ధి చేకూరు తుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సంద ర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపు కోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళు ,, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. కాగా.. మెదక్ పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడు పాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు.

## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం

### తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**



ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

### బాధిత కుటుంబానికి 2కోట్ల సాయం

### ఆస్పత్రిలో బాలుడు శ్రీతేజ్‌కు పరామర్శ

### చెక్కును దిల్‌రాజ్‌కు అందించిన అరవింద్

**హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):**

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత కుటుంబానికి రూ.2కోట్ల సాయం అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. నటుడు అల్లు అర్జున్ తరపున రూ.కోటి.. పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సంబంధిత చెక్కులను ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుకు అల్లు అరవింద్ అందజేశారు. దిల్ రాజు, పుష్ప 2 నిర్మాత రవిశంకర్‌తో కలిసి అల్లు అరవింద్ కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. శ్రీతేజ్‌ను ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాలుడు తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. అనంతరం అల్లు అరవింద్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటున్నాడని, వెంటిలేషన్ తీసేశారని,. బాలుడు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నానని అన్నారు. న్యాయపరమైన అంశాల కారణంగా బాధిత కుటుంబ సభ్యులను కలవలేకపోతున్నా. అన్ని రకాల అనుమతులు తీసుకుని శ్రీతేజ్‌ను 10 రోజుల క్రితం పరామర్శించా. ఆ సమయంలో వెంటిలేషన్‌పై ఉన్నాడని అల్లు అరవింద్ తెలిపారు. 'నిన్నటికి, ఈరోజుకి బాలుడి ఆరోగ్యం కాస్త మెరుగు పడింది. అతడి హెల్త్ కండిషన్ బాగుందని వైద్యులు తెలిపారు.

## కేన్-బేత్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

కేన్-బేత్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేత్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.



# హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్

### మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి, పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## అందమైన అబద్ధాలతో ఎంతకామీ పాలన !

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోందని బిజెపి శ్రేణులు పదేపదే ప్రచారం చేస్తున్నారు. గత పదేళ్లలో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంలో బిజెపి నేతలు విఫలంఅ వుతూనే ఉన్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వారికి పట్టింపు లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పాలన సాగిస్తున్నారు. నిజానికి వికసిత భారత్ లక్ష్యం అయివుంటే ద్రవ్యోల్బణం ఎందుకు దాడి చేస్తోంది. ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. నిరుద్యోగం ఎందుకు తాండవిస్తోంది. వీటన్నిటికి పరిష్కారం చూపడంలో మోడీ విఫలం అయ్యారనే చెప్పాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపలేక పోతున్నాం. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపోదు. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోందని చెప్పారు. నిజానికి దేశంలో ఎక్కడ ఎలాంటి పంటలు పండుతున్నాయి. వాటికి ఎంత ఖర్చవుతుంది. రైతులు ఏంకోరుకుంటున్నారన్న చర్చ చేయడం లేదు. వ్యవసాయ చట్టాలు ఎత్తేశాక వాటి గురించి చర్చించడం లేదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పాలన జరిగిందన్న విషయంలో అబద్ధాలను అందంగా చెప్పారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న మోడీ.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయని చెప్పడం మోసం చేయడం తప్ప మరోటి కాదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతక గలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్న మాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నా మంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నా మని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజల ను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటికల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 60 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి

# భారత స్వాతంత్ర్య పోరాటంలో వీరనారీమణులు

భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు పోరాటం చేశారు. తమ పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు. ప్రాణత్యాగం చేశారు. పురుషులకు ఏ మాత్రం తీసిపోని రీతిలో అనేక మంది మహిళలు కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి అనేక స్వాతంత్ర్యోద్యమ కార్యక్రమాలు నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. భరతమాతను విదేశీ దాస్య శృంఖలాల నుండి విముక్తి చేశారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో మహిళల భాగస్వామ్యం కూడా ఉండటంతోనే బ్రిటిషర్లు మనకు స్వాతంత్ర్యాన్ని అందించారు. భారతదేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యం కోసము తమ జీవితాలను పణంగా పెట్టి ఉద్యమ కెరటాలు గా ఉన్న కొంతమంది మహిళ వీరనారీమణుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## దుర్గాబాయి దేశ్‌ముఖ్

భారత స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయవాది, సామాజిక కార్యకర్త . చెన్నై, హైదరాబాదులలో ఉన్న ఆంధ్ర మహిళా సభలను స్థాపించి మహిళా చైతన్యానికి మారుపేరుగా నిలిచారు. మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేశారు. భారతదేశం రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా దుర్గాభాయిని పిలిచేవారు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్మన్ గా వ్యవహరించింది. దుర్గాభాయి దేశ్ ముఖ్ దేశం కోసం మహిళల కోసం చేసిన సేవలు అమూల్యమైనవి.

## భికాజీ రుస్తుం

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్సీ వనిత. ఈమె స్వాతంత్ర్య సమరయోధులు మాత్రమే కాదు. లింగ అసమానతలను నిర్మూలించడానికి తన జీవితకాలమంతా పోరాడిన యోధురాలు కూడా. 1906 లో జర్మనీలోని స్టుట్‌గార్ట్‌లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ సమావేశంలో ఆమె భారత జెండాను ఎగురవేసిన ధీశాలి భాకాజీ కామా. 1896లో బొంబాయిలో ప్లేగు వ్యాధి వ్యాపించింది. రోగగ్రస్తులకు సేవలు చేస్తున్న ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకింది. 1901 చికిత్స కోసం ఇంగ్లండ్ కు వెళ్లారామె. అక్కడున్న భారత స్వాతంత్ర్యోద్యమ కర్త శాంయజీ కృష్ణవర్మ చేత ప్రభావితమై, 1905 లో దాదాభాయ్ నౌరోజీ కి సహాయకురాలిగా ఇండియన్ హోం రూల్ సొసైటీని స్థాపించింది. బ్రిటన్ వ్యతిరేక చర్యలు చేయనని హామీ ఇస్తే గాని, ఇండియాకు వెళ్ళనీయనంది బ్రీటిష్ ప్రభుత్వం. దీంతో భికాజీ ఇంగ్లండ్ వదలి పారిస్ నగరంలో నివాసం ఏర్పరచుకుంది. 1907 ఆగష్టులో జర్మనీలోని స్టుట్ గార్ నగరంలో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ కాన్ఫరెన్స్ కు వెళ్ళి మనదేశ స్వాతంత్ర్యం కోసం వారి మద్దతు కోరింది. మనదేశానికొక పతాకం ఉండాలని, దామోదర్ వినాయక్ సావర్కర్ తో కలసి ఒక త్రివర్ణ పతాకాన్ని తయారుచేసి ఆ సమావేశంలో ప్రదర్శించింది. ప్రస్తుత మన జాతీయ పతాకానికి ప్రథమ రూపం భికాజీ కృషే. మొదటి ప్రపంచ యుద్ధంలో మిత్రులైన బ్రిటిష్ ప్రభుత్వం యొక్క బలవంతాన, భికాజీ ఫ్రాన్స్ లో నిర్బంధించబడింది. యుద్ధానంతరం ఫ్రాన్స్ లోనే యుండి, మన స్వాతంత్ర్యం కోసం వ్యాసాలు వ్రాస్తూ, ప్రసంగాలు చేస్తుండేది. 1935 తీవ్రమైన అస్వస్థతకు గురై, భారతదేశం తిరిగివచ్చి 1936లో మరణించింది. తన యావదాస్తిని ఆవాబాయి పెటిట్ అనాథ శరణాలయానికి దానం చేసిన మహోన్నతురాలు భికాజీ కామా.ఇంతటి గొప్ప దేశ భక్తురాలి గుర్తుగా ఆమె జన్మ శతాబ్ది సందర్భంగా 1962 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1997 సంవత్సరంలో మన కోస్ట్ గార్డ్ లోని అతివేగపు గస్తీ నౌకను ఆమె పేరు పెట్టారు.

## అనిబిసెంట్

బ్రహ్మ జ్ఞానవాది, మహిళాహక్కుల ఉద్యమవాది, రచయిత. వాక్పటిమ కలిగిన స్త్రీ అనిబిసెంట్. అనీ వుడ్ బిసెంట్ ఐరిష్ జాతి మహిళ. లండను లోని క్లఫామ్ లో, 1847 అక్టోబరు 1 న జన్మించింది. 1933 సెప్టెంబరు 20 న తమిళనాడు లోని అడయారులో మరణించింది. ఈమె దివ్యజ్ఞాన తత్వజ్ఞి, మహిళల హక్కుల ఉద్యమకారిణి, రచయిత్రి, మంచి వక్త. ఈమె ఐర్లాండ్, భారతదేశాల స్వాతంత్ర్యం, స్వయంపాలన కొరకు పోరాడి%‰%స్వయం పాలన ఉద్యమం స్థాపించిన మహోన్నత త్యాగశీలి. 1867 డిసెంబరులో తన 19 వ ఏట, తల్లి కోరికమేరకు ఫాదర్ ఫ్రాంక్ బిసెంట్ ని అనిబిసెంట్ పెళ్ళి చేసుకుంది. అంతవరకూ అనీగా పిలవబడిన ఆమె వివాహంతో అనీ బిసెంట్ గా మారింది. ఈమె 1874 లో ఇంగ్లాడులోని నేషనల్ సెక్యులర్ సొసైటీ అనే సంస్థలో చేరింది. లా అండ్ రిపబ్లిక్ లీగ్ ని స్థాపించి పోలీసు అత్యాచారాలకు బలైన కుటుంబాలకు సేవచేసింది. వారికోసం పోరాడింది. అనిబిసెంట్ ఐరిష్ మహిళ, థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు నాయకురాలు. ఆమె భారత జాతీయ కాంగ్రెస్ మొదటి మహిళ అధ్యక్షురాలిగా పనిచేశారు. 1906లో ఇండియన్ హోమ్ రూల్ లీగ్ ను ఆమె స్థాపించారు. ఆ సమయంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆమె చేసిన సేవల గురించి.

## సరోజినీనాయుడు

భారత కోకిలగా పేరొందిన సరోజినీ నాయుడు ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి. అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహా సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు. స్వతంత్ర భారత తొలి మహిళా గవర్నర్ కూడా. 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్ లో బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో ఆమె జన్మించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆమె పాత్ర మరువలేనిది. క్విట్ ఇండియా ఉద్యమంలోనూ ఆమె పాత్ర చాలా కీలకం.

## ఝాన్సీరాణీలక్ష్మీబాయి

ఝాన్సీ రాణి లక్ష్మీబాయి..ఈమె అసలు పేరు మణికర్ణిక. ఝాన్సీ రాజు బాజీరావు పీష్వా ను వివాహం చేసుకుంది. అతని మరణం తరువాత ఝాన్సీ రాజ్యానికి రాణి అయిన ఆమె పలు యుద్ధాల్లో ఆరితేరింది. దీంతో ఆమెను ఝాన్సీరాణిగా పేరొందింది. ఈమె ధైర్యానికి మారు పేరు. ఆమె కత్తి పట్టి కథనరంగంలోకి దూకిందంటే శతృవుల వెన్ను వణకాల్సిందే. ఉత్తర భారతదేశంలోని ఝాన్సీ రాజ్యానికి రాణి. 1857లో జరిగిన భారతదేశ తిరుగుబాటులో ఆమె ప్రముఖ పాత్ర పోషించారు. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం అది. ఆ తర్వాత అనేక సార్లు బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి ఝాన్సీ రాణి చరిత్రకెక్కారు. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి అత్యంత ధైర్యసాహసాలు కలిగిన వీర వనితగా చరిత్రలో నిలిచిపోయారు.

## సుచేతా కృపలానీ

స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా రాజకీయవేత్త, ఉత్తర ప్రదేశ్ కు మొదటి మహిళా ముఖ్యమంత్రి. సుచేతా కృపలానీ హర్యానాలోని అంబాలాలో ఓ బెంగాలీ కుటుంబంలో జన్మించారు. క్విట్ ఉద్యమంలోనూ సుచేతా కృపలానీ చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత మహాత్మా గాంధీతో కలిసి పనిచేశారు.

## అరుణ అసఫ్ అలీ

అరుణ అసఫ్ అలీ భారత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట యోధులు మరియు సామాజిక కార్యకర్త కూడా. 1942లో గాంధీజీ జైలుకెళ్ళినపుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ. క్విట్ ఇండియా ఉద్యమకాలంలో బొంబాయిలోని గవాలియా టాంకు మైదానంలో భారత జాతీయపతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరణీయురాలు. ఢిల్లీ నగరానికి మెట్టమొదటి మేయర్. ఈమెకు మరణానంతరం భారతరత్న అవార్డు లభించింది. అరుణా గంగూలీ, హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రహ్మసమాజ కుటుంబంలో జన్మించింది. ఈమె విద్యాభ్యాసం లాహోరు, నైనీతాల్ లలో జరిగింది. చదువు పూర్తయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పనిచేయటమంటే దేశంలోని ఆనాటి పరిస్థితుల్లో ఒక మహిళకు గొప్ప ఘనతే. అరుణకు భారత జాతీయ కాంగ్రెసు నాయకుడైన అసఫ్ అలీతో అలహాబాదులో పరిచయమేర్పడి ఆ పరిచయం పెళ్ళికి దారితీసింది. వారి మతాల వేరు కావటంత వారి పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పకోలేదు. (అరుణ హిందూవు అసఫ్ అలీ ముస్లిం)అంతేకాదు ఇద్దరికీ వయసులో 20 ఏళ్ళకి పైనే తేడా ఉంది. వీటన్నించి పట్టించుకోని అరుణ 1928లో అసఫ్ అలీని వివాహమాడింది.

ఇలా స్వాతంత్ర్య సమరభేరిలో సమయోచితంగా పోరాడిన మహిళా మణులుఎందరో ఎందరెందరో ఉన్నారు. కమలాదేవి ఛటర్జీ, అవిరాణి వాస్తవ, కమలానెహ్రూ. 'గాంధీబురి'గా పేరు గాంచిన మాతంగిని హజ్రా. 1857 నాట గొప్ప తిరుగుబాటుదారులలో ముఖ్య పాత్ర వహించిన ముస్లిం మహిళ 'బేగం హజ్రత్ మహల్. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో గర్వంగా ద

జాతీయ జెండాను మోసినందుకు కాల్చి చంపేసి అస్సాంకు తొలి మహిళా అమరవీరులు కనక్లతా బారువా. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలకు ప్రభావితురాలై స్వాతంత్ర్యోద్యమంలో 'ఆజాద్ హింద్ ఫౌజ్ ' మహిళాదళాల్లో చేరి..క్యాప్టెన్ హోదా పొందిన కాన్పూర్ వాసి లక్ష్మీసెహగల్.

దేశం కోసం అన్నీ వదులుకుని 1921 లో గాంధీ స్ఫూర్తితో జంకీదేవి బజాజ్ ఇంటి లోపల.. వెలుపల వాడుతున్న విదేశీ దుస్తులను తగలబెట్టిన ధీశాలి జానకీదేవి బజాజ్.

16 ఏళ్ల వయస్సులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధైర్యశాలి బీహార్ కు చెందిన తార్కేశ్వరి సిన్హా, అక్షరాలనే ఆయుధాలుగా కవితలతో స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాట పటిమను రాజేసిన అక్షరశిల్పి కుంతల కుమారి సబత్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని జైలుజీవితాలన్ని అనుభవించిన అన్నపూర్ణ మహారాణా ఇలా ఎంతోమంది వీరవనితలు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. చరిత్రలో నిలిచిపోయారు. అంతేకాదు చరిత్రలోకి రాని ఎంతో మంది మహిళా మణులు తమ ప్రాణాలను దేశం కోసం అర్పించారు. ఈ మహిళా మణులు అందరూ దేశం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసి మహామహోన్నత మూర్తులుగా చరిత్రలో నిలిచిపోయారు. ఈరోజు స్వాతంత్ర్య భారతావనిలో మనందరమూ స్వేచ్ఛగా ఉన్నామంటే ఆ మహిళామణుల యొక్క పోరాట స్ఫూర్తే కారణం. వారు తమ జీవితాలను పణంగా పెట్టి బ్రిటిషర్ల పై ఉద్యమం చేసిన ఫలితమే ఈరోజు మనం అనుభవించుచున్న స్వాతంత్ర్య ఫలాలు. స్వతంత్ర భారతదేశం కోసము తమ సర్వస్వాన్ని దేశ సేవకి అర్పించిన మాతృ మూర్తులందరికీ వందనాలు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## నాచారం లో వాజ్పేయ్ శతజవంతి వేడుకలను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్.

**తెలంగాణ వీణ/నాచారం:**

భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో మహనీయుడికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్, నవీన్ కుమార్, చెంద్రమౌళి, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి,ఆర్ కే నాయుడు, అభిషేక్ గౌడ్, నారాయణరెడ్డి, అంజి కోరాపాక,పువ్వాడ సత్యనారాయణ,ఉదయ్,శ్రీనివాస్ యాదవ్,ప్రతప్ రెడ్డి, నవీన్ రెడ్డి, రమేష్ గౌడ్,అనితా పద్మారెడ్డి, మంజుల వాణి, వరలక్ష్మి మరియు భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## గ్రేస్ గాస్పల్ మినిస్టర్స్ చర్చి లో క్రిస్మస్ వేడుకలు..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ లో గల 25 చర్చులకు అధ్యక్షుడయినా శ్యామ్ పాస్టర్ నాచారం 6 వ డివిజన్ రాఘవేంద్ర నగర్ లోని గ్రేస్ గాస్పల్ మినిస్టర్స్ చర్చి లో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చర్చి పాస్టర్ ను చిన్ననాటి స్నేహితులు ఉప్పల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే (బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు) ఎడ్ల పరమేశ్వర్ ముఖ్యఅతిథిగా అదేవిధంగా సీనియర్ జర్నలిస్టు బండారి విశ్వం గౌడ్ హాజరై శాలువాలతో ఘనంగా సన్మానించి కేకు లు తినిపించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ కులమతలకు కతీతంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను ఇంత ఘనంగా జరుపుకోవడం గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.








# సంధ్య ఘటన – సినీ రంగానికో హెచ్చరిక

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :**

ప్రభుత్వం అనేది సంస్థాగత విధానాలను అమలు చేసే సాధనం, అలాగే విధానాన్ని నిర్ణయించే యంత్రాంగం.అనేక దేశాలలో, ప్రభుత్వానికి ఒక రకమైన రాజ్యాంగం ఉంది.దానికి అనుగుణంగా చట్టాలను చేయడం, వాటిని అమలు జరపడంతో పౌరజీవనాన్ని మెరుగైన దిశగా పయనింపచేయడం దాని విధి.శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు.శాంతిభద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత.కెమెరా లెన్స్ ద్వారా కథలకు జీవం పోయడం చలన చిత్రం సారాంశం. కథలకు జీవం పోయడంలో సంస్కృతి, సంప్రదాయం,విలువలు, చరిత్ర, సామాజిక మార్పు, వినోదంతో పాటుగా చైతన్య వంతమైన సమాజం కోసం సందేశం ఇవ్వాలన్నది సినిమా మాధ్యమం లక్ష్యం.చెడు నుండి సమాజాన్ని సన్మార్గంలో నడిపించడానికి దోహదపడే మెరుగైన వ్యవస్థ సినిమా. హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందడం, ఈ ఘటనలో ఆమె కుమారుడు చావు బతుకులతో కొట్టుమిట్టడాడటంతో ప్రభుత్వం – పోలీస్ – సినిమా గురించి సర్వత్ర చర్చ మొదలైంది.ఈ వ్యవస్థలు చట్టం పరిధిలో ఎవరి పాత్ర వారు సక్రమంగా నిర్వహిస్తే సమస్య వచ్చేదే కాదు. ఎక్కడో లోపం వల్ల సమస్య జటిలం అయింది. తప్పిదానికి మీరంటే మీరంటూ పోట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు వ్యవస్థలు సమాజంలో ఎంతో కీలకమైనవి. వాటి మధ్య పొరపొచ్చులు రావడం సహేతుకం కానే కాదు. మనుషుల ప్రాణాలు కాపాడటం, వారికి రక్షణ కల్పించడం, చట్టబద్ధతతో వ్యవహరించడం అత్యంత కీలకం. వ్యవస్థలను నిందించే పరిస్థితి అనివార్యమైనప్పుడు సంయమనంతో సర్దుబాటు ప్రక్రియ రంగంలోకి దిగడం సర్వ సాధారణాంశం. ఈ వ్యవ హారంలో ఆ లోటు స్పష్టంగా కనిపిస్తుంది. రెండు కీలకమైన వ్యవస్థల మధ్య సన్నటి గీత ఏర్పడటంతో అగాథం పెరిగిపోయింది. ప్రభుత్వం సంయమనం పాటించడం, సినిమా రంగం నిబంద్ధతతో వ్యవహ రించడం, పోలీసులు శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా చూడటం లాంటి కీలకాంశాలు ఈ వ్యవహారంలో ముడిపడి ఉన్నాయి.ఇటీవలి కాలంలో సినిమా పరిశ్రమ గాడి తప్పిందా అనిపిస్తుంది. వ్యక్తిగత క్రమ శిక్షణను కోల్పోయిన సంకేతాలు కనిపిస్తున్నాయి. వ్యాపార ధోరణి కారణంగా కథల్లో హింస, దోపిడీ, విలనిజం పెరిగిపోయింది. దేశ సంపదను కొల్లగొట్టేవారిని, రక్త పాతం సృష్టించేవారిని హీరోలుగా చూపిస్తున్నారు.విలన్ వేశంలో రాణించిన వారికి ఉత్తమ నటుడు అవార్డులు ప్రకటిస్తున్నారు.కథల్లో సమాజ హితం లోపించింది. సందేశం మచ్చుకైన కనిపించకుండా పోతుంది.భారీ బడ్జెట్ సినిమాలంటూ జనం సొమ్మును మూట కట్టుకునే ఆలోచన ధోరణి పెరిగిపోయింది. సమాజ హితం గురించి ఆలోచించే వారు సినిమా అంటే వినోదం కాదు విధ్వంసం అనే స్థాయిలో చర్చించుకునే పరిస్థితి ఏర్పడింది.సినిమా రంగం వ్యవహారంలో ప్రభుత్వం కన్నెర్ర చేస్తేనే గాని ఆ రంగానికి కనువిప్పు కాలేదు.ప్రభుత్వం ప్రజా హితం ఆలోచించింది కాబట్టే సినిమా రంగం తన పొరపాట్లను నెమ్మదిగా గ్రహిస్తుంది. దారి తప్పామనే సంకేతాలు వెలువడుతున్నాయి.

అ న్ని



**కొలను వెంకటేశ్వర రెడ్డి,**
**ఎస్ పి, జైల్స్ (రిటైర్డు)**

విధాలుగా సినిమా రంగానికి చేయూత నిస్తున్న ప్రభుత్వంతో విబేధాలు తగదని భావిస్తుంది. సంధ్య థియేటర్ వ్యవహారంలో పోలీసులు, థియేటర్ యాజమాన్యం, హీరో పాత్ర కొట్టొచ్చినట్లు గానే కనిపిస్తుంది. ఈ మూడు వ్యవస్థల మధ్య సయోధ్య లేని కాణంగానే తొక్కిసలాట జరిగిందనేది ఇటీవలి పరిణామాలతో తేటతెల్లమ వుతుంది. హీరోను సినిమా థియేటర్ కు రాకుండా పోలీసులు ముందుగానే అడ్డుకొని ఉంటే పరిస్థితి చేయిదాటి పోయేది కాదనిపిస్తుంది. సినిమా యాజమాన్యం కూడా ముందు చూపుతో వ్యవహరించి ఉంటే రేవతి మరణించే అవకాశం ఉండేదే కాదంటున్నారు.హీరో రాకకు పోలీసుల అనుమతి లేదన్న విషయం దాచి పెట్టడంలో ఎవరి పాత్ర ఎంతనేది అనుమానంగానే ఉంది.సెలబ్రిటీలు ఈ ఘటనను ఒక హెచ్చరికగానే పరిగణించాలి.బయటికి వెళ్లే ముందు తమ టీమ్ ను అప్రమత్తం చేయాలి. అవసరమైన పక్షంలో పోలీసు సహకారం తీసుకోవాలి, ప్రభుత్వ తోడ్పాటును ఆశించాలి. అభిమానుల హడావిడి ని పరిగణలోకి తీసుకోకుండా కాలు కదిపితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని భయం అందరిలో కలగాలి.ఇటీవలి కాలంలో ప్రమోషనల్ కార్యక్రమలు, బెనిఫిట్ షోల హడాహుడి పెరిగింది. గతంలో వంద రోజుల ఆడిన సినిమాలకు కూడా ఈ స్థాయిలో ప్రమోషనల్ కార్యక్రమాలు లేవన్నది జగమెరిగిన సత్యం.సినిమాలు సామాన్యులకు సరసమైన ధరల్లో వినోదాన్ని అందించేవిగా ఉండాలి.నిర్మాతలు, నటీ నటులు డబ్బు చేసుకోవాలనే ఆలోచనతో జరుగుతున్న అనర్థాలను ప్రభుత్వం కట్టడి చేయాలి. ప్రేక్షకులను దోచుకొనే పద్ధతులను అరికట్టాలి.అప్పుడే అనర్థాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.సంధ్య థియేటర్ ఘటనలో ప్రభుత్వం అనుసరించిన తీరు అందరికి కనువిప్పు కలిగించేదిగానే ఉంది. ఇక మీదట బెనిఫిట్ షోలకు అనుమతించబోమన్నది సానుకూల పరిణామంగా భావించాలి.హీరోలు నిజ జీవితంలో కూడా హీరోఇజం చూపిస్తే సహించేది లేదనే హెచ్చరిక కూడా ప్రభుత్వ చర్యలో దాగి ఉందన్నది జగమెరిగిన సత్యం.పోలీసుల విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదనే హెచ్చరిక కూడా ఈ చర్యలో భాగంగానే పరిగణించవలసి ఉంటుంది.

## ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ వైజాగ్ కు వెళ్ళితే రెండు తెలుగు రాష్ట్రాలు బాగుపడుతాయి

### డి - జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్..

**తెలంగాణ వీణ/తార్నాక:**




ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ వైజాగ్ కు వెళ్ళితే రెండు తెలుగు రాష్ట్రలు బాగుపడుతాయని డి – జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు బుధవారం తన కార్యలయం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అన్న తమ్ముల్లా విడిపోయి ఆత్మ బంధుల్లా కలిసి ఉందాం అది మా విధానం ఏపీ సీఎం డిప్యూటీ సీఎం ఆంధ్రా సినిమా పరిశ్రమ కు అవ్వాణి%శీ%చినా వెళ్లకుండా హైదరాబాద్ లో తీస్తావేసి తెలంగాణ వారి అవకాశలను కోళ్లగొట్టద్దని 10 ఏళ్ల కామన్ కాపిటల్ సమయం కూడా ముగిసింది కాబట్టి 4 కుటుంబాలు 4 కులాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మద్దతూ ఇచ్చి కెసిఆర్ లాగా ఆంధ్రా తెలంగాణ సినిమా ఇండస్ట్రీకి చెడ్డ పేరు తెవొద్దని తమిళనాడు తరహా అన్ని వర్గాలకు సినిమా ఇండస్ట్రీ లో అవకాశం ఇచ్చి దేశానికి మోడల్ గా తెలంగాణ సినిమా ఇండస్ట్రీని తీర్చిది ద్దాలని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ సీఎం ను కోరారు

## వి మాట్రిక్స్ బైక్ షోరూం ప్రారంభం

**తెలంగాణా వీణా హైదరాబాద్**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని వరంగల్ హైవేపై వి మాట్రిక్స్ ఎలక్ట్రిక్ బైకుల షోరూమ్ ను బుధవారం నగర మేయర్ అమర్ సింగ్ ప్రారంభించారు. ప్రస్తుత కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరిగిందని.. ఈ వాహనాలను వాడడం వల్ల ఎటువంటి ఖర్చు లేకుండా సులభంగా ప్రయాణించే వీలు దొరుకుతుందని మేయర్ అమర్ సింగ్ అన్నారు. విమాట్రిక్స్ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రిక్ బైకులు మిగతా బైకులతో పోల్చుకుంటే తక్కువ ధరలో లభిస్తున్నాయని,. వినియోగదారులకు అనేక రకాల రాయితీలు సైతం అందిస్తున్నామని షోరూం నిర్వాహకుడు వెంకటేష్ తెలిపారు.

## వ్యూస్ కోసం పిచ్చి పనులు

### విద్యుత్ స్తంభంపై యువతి రీల్స్... నెట్టింట వైరల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో వ్యూస్ కోసం యువతీయువకులు ఎలాంటి సాహసాలు చేయడానికైనా వెనుకాడడం లేదు. కొందరు యువతులైతే.. యువకుతలతో పోటీ పడి మరీ డేంజరస్ స్టంట్స్ చేయడం చూస్తున్నాం. ఇలాంటి షాకింగ్ ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఓ యువతి విద్యుత్ స్తంభంపై చేసిన నిర్వాకం చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈ వీడియో చూసిన వారంతా.. "వామ్మో.. పిచ్చి పీక్స్‌కు వెళ్లిందే".. అంటూ కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఎలాగైనా సోషల్ మీడియాలో ఫేమస్ అవ్వాలనే ఉద్దేశంతో ఓ యువతి చివరకు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలను ఎక్కేందుకు సిద్ధమైంది. అనుకున్నదే తడవుగా స్తంభాలను చకచకా ఎక్కేసింది. అంతటితో ఆగకుండా వాటిపై నిలబడి విద్యుత్ వైర్లను పట్టుకుని అటూ, ఇటూ కదులుతూ డాన్స్ కూడా చేసింది. ఇలా చాలా సేపు ఆ యువతి అక్కడే నిలబడి డాన్స్ చేస్తూ కెమెరాకు ఫోజులు ఇచ్చింది. వ్యూస్ కోసం ఈమె చేసిన ప్రమాదకర విన్యాసం చూసి అంతా అవాక్కవుతున్నారు. అయితే ఆ స్తంభానికి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎలాంటి ప్రమాదమూ జరగలేదు. కానీ ఇలాంటి వీడియోలు చూసి మిగతా వారు కూడా ఇలా ప్రయత్నిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. "పిచ్చి పీక్స్‌కు వెళ్లడమంటే ఇదే".. అంటూ కొందరు, "ఇలాంటి వారికి శిక్షలు వేస్తే.. మరొకరు ఇలాంటి ప్రమాదకర విన్యాసాలు చేయరు".. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 30 వేలకు పైగా లైకులు, 2.8 మిలియన్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**తెలంగాణవీణ , కీసర :**

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ని 12వ వార్డులో రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం రూ.18 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మున్సిపల్ ఛైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అధ్యక్షులు ముప్పు రామారావు, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, సోమేశ్ లు పాల్గొన్నారు.



## ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం రెడ్డిపల్లిఇండియా పెంత కోస్తు దేవుని సంఘము రెడ్డిపల్లి పాస్టర్ మోషేయ ఆధ్వర్యంలోక్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి. విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం. ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు,








# సృజనాత్మకతకు కళలు ఆధారం

## నవ తెలంగాణ ఎడిటర్, తెలంగాణ సాహితి ఫౌండర్ కె. ఆనందాచారి

### ఘనంగా 'నాట్య మాలా తోరణం – సంగీత నృత్యోత్సవం'

**తెలంగాణవీణ ,హైదరాబాద్ :**

కళలు సృజనాత్మకతకు ఆధారమని నవ తెలంగాణ ఎడిటర్, తెలంగాణ సాహితి ఫౌండర్ కె. ఆనందాచారి అన్నారు. బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో శ్రీ మయూరి నృత్యాలయ ఆధ్వర్యంలో 'నాట్య మాలా తోరణం – సంగీత నృత్యోత్సవం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు మనల్ని ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దు తాయన్నారు. మానవత్వంతో ఎదగా లంటే కళల్లో ప్రావీణ్యం ఉండాల న్నారు. విద్యలో నైపుణ్యానికి సృజనాత్మకత అవసరమన్నారు. ఈ సందర్భంగా టుడే ఫ్రీడం ఎడిటర్ మహ్మద్ ఆజంఖాన్ మాట్లాడుతూ శాస్త్రీయ నృత్యం కేవలం కళాత్మక ప్రక్రియ మాత్రమే కాదని, ఇది మన మూలాలు, విలువలు, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. భరతనాట్యం, కథక్, ఒడిస్సీ, కూచిపూడి వంటి కళా రూపాలు ఆధ్యాత్మికత వారసత్వ సంపదగా చెప్పవచ్చన్నారు. పిల్లలు శాస్త్రీయ నృత్యం చేస్తుంటే సృజనాత్మకత కనిపిం చిందన్నారు. ఒక అడుగు తర్వాత మరో అడుగు అనేది ఒక క్రమపద్ధతిలో వేయడం ఎంతో ముచ్చటేస్తుందన్నారు. దీనికి ఎంతో శ్రద్ధ పెడితే తప్ప అది సాధ్యం కాదన్నారు. అభినయం, ఆ ముఖాలలో ముఖ కవళికలు ఎంతో అందంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ దిశ ఎడిటర్ మెరుగు చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఒకట్రెండు కళలు నేర్పించాలన్నారు. ఇది వాళ్లలో సృజనాత్మకతను వెలికి తీయడానికి అవకాశం ఇస్తుందన్నారు. అప్పుడు విద్యలో కూడా మంచిగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు మెరుగు సునీత, ఆర్గనైజర్ ఆర్ఎస్ఎస్ రామ్ కుమార్, నాట్య రత్న రాజనాల శ్రీదేవి, నాట్య కిన్నెర నందిత రాజనాల తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ పాఠశాలలో ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.యం గోపాల్ రెడ్డి,ఏజియం బాలపరమేశ్వర్ రావు, పాఠశాల ప్రధానపాధ్యాయులు విచ్చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించి, పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు ఏసు క్రీస్తు జననం గురించిన నాటకాన్ని ప్రదర్శించారు,వివిధ నృత్యాలు చేసి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు క్రిస్మస్ తాత వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.






# మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం

## నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ – అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు

**న్యూఢిల్లీ,డిసెంబర్25(తెలంగాణ వీణ):**

పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# హబ్సిగూడ డివిజన్లో బూత్ కమిటీల ఎన్నిక

**తెలంగాణ వీణ/తార్నాక:**

హబ్సిగూడ డివిజన్లో, శక్తి కేంద్ర ఇన్చార్జ్ మరియు రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు, హబ్సిగూడ డివిజన్ సభ్యత్వ ఇంచార్జ్, బొమ్మ గౌని రఘుపతి గౌడ్, ఆధ్వర్యంలో ,బూత్ కమిటీల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా రాష్ట్ర బిజెపి ఓబీసీ నాయకులు, హబ్సిగూడ డివిజన్ ఎలక్షన్ సహ ఇంచార్జ్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ పాల్గొని కమిటీలను ప్రకటించడం జరిగింది. అధ్యక్షురాలు జి చౌమిక, ప్రధాన కార్యదర్శి కౌశిక్, అధ్యక్షులు కట్ట భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్, అధ్యక్షులు బి అనిత ,ప్రధాన కార్యదర్శి సుధాకర్, అధ్యక్షులు కుంభం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, అధ్యక్షులు అల్కాపురి సురేష్, ప్రధాన కార్యదర్శి దినేష్ లను, ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణస్వీకారం కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గ్యార రవీందర్, మధుమోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శైలేందర్ ,వెంకటేష్, సాగర్ ,సాయి, మరియు డివిజన్ నాయకులు లక్ష్మణ్ నవీన్, దుర్గా, నరసింహ, సతీష్ , అపర్ణ, సాయి, నాని, అత్తర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం కొత్తగా ఎన్నికైన బూత్ కమిటీని ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం టపాకాయలు కాలుస్తూ, హబ్సిగూడ, కాకతీయ నగర్ పరిసర ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.




# ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

## బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

### వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కిషన్ రెడ్డి, బండి

**హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):**

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్దాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్, కార్పొరేటర్

**తెలంగాణ వీణ/నాచారం:**

చిన్న క్రాంతి కాలనీలో మేడ బాపిరాజు కుమార్తె జన్మదిన వేడుకల సందర్భగా డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పాల్గొని ఆమెను ఆశీర్వదించారు.వీరితో పాటు మాజీ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ర శివశంకర్, రాసాల కుమార్ యాదవ్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు గొరిగి నరసింహ కురుమ, తిరుపతి రాజు,చిన్న క్రాంతి వాసులు నిలుగొండ వెంకటేష్ గౌడ్ ,రామచందర్, తిరుపతి, రాజు, పోలు విక్రమ్ గౌడ్, రాజేందర్రెడ్డి, నరేష్, శ్రీనివాస్ చారి ,భాస్కర్ ,రవీందర్ సంతోష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ స్థానిక కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకుని, అందరం ఇదే తరహాలో కలిసి ఉండి కాలనీ అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.



# సిఎంతో నేడు టాలీవుడ్ ప్రముఖుల భేటీ

## కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం – చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం

**హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇక ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు.

నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.

# గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

## విఆర్వో, విఎవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం

హైదరాబాద్,డిసెంబర్25(తెలంగాణ వీణ):

పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు. దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి. దీనికి సమాధానం చెప్పకుండా ధరణి పేరుతో మరింతగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో మళ్లీ గ్రామీణ రెవెన్యూ వ్యవస్థకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్ఏ లను ఇతర శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ



ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.

# మెదక్ చర్చిలో శతాబ్ది ఉత్సవాలు

హైదరాబాద్, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):

మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ దైవ వాక్యాన్ని అందించారు. వందేండ్ల మహా దేవాలయంలో ప్రతిష్ట మహొత్సవం జరుపుకుంటున్నందుకు అందరం ధన్యులమని తెలిపారు. దివ్యమైన ఈ మహా దేవాలయంలో 1924 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు జరిగాయని చెప్పారు. తాజాగా వందేండ్ల వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరం భాగస్వామ్యులు అయినందుకు ధన్యులమని అన్నారు. ఆసియా ఖండంలోని అతి పెద్దదైన రెండో చారిత్రాత్మక దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ తెలిపారు. మన జీవితంలో ఇది ఒక ఒక మైలు రాయి అని పేర్కొన్నారు. జ్ఞానులు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. లోక రక్షకుడిగా నన్ను రక్షించడానికి ఏసు వచ్చాడు.. సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని అన్నారు. 'బెత్లెహెంలో దావీదు వంశంలో ఏసు జన్మించాడు. ఏసును కలిగిన బిడ్డలు నిస్వార్థంగా ఆలోచించాలి. స్వార్థ లోకంలో ప్రతిది నాది అనే ఆలోచనతో ఉంటున్నారు. ప్రతి ఒక్కరు స్వార్థమైన ప్రార్థనలు చేయాలి. స్వార్థం మరియమ్మలో లేదు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ బతకాలి.' అని సూచించారు.






# శబరిమలకు పోతెత్తుతున్న భక్తులు

## మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య

తిరువనంతపురం,డిసెంబర్25(తెలంగాణ వీణ):



శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తుతున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్తజనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతున్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంటలకు పైగా సమయం పడుతోంది. సన్నిధానాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య రోజుకు లక్ష వరకు ఉంటోందని అంచనా. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఇకనుంచి రోజురోజుకూరద్దీ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. క్రమంగా భక్తుల సంఖ్య లక్షవరకు చేరుకుంటోంది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్ధీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కేరళ ప్రభుత్వం ఆదేశించినా.. పోలీసులకు -దేవస్థానంకు మధ్య సమన్వయం కొరవడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే మకర జ్యోతి నాటికి పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. మొత్తంగా అయ్యప్పల రాక రోజురోజుకూ పెరుగుతోంది.

# పంచాయితీ ఎన్నికల హడావిడి

## రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో గుబులు

నిజామాబాద్,డిసెంబర్25 (తెలంగాణ వీణ):

గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు స్థానిక పార్టీ నేతలను టెన్షన్ పెడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ పదవీ కాలం ముగియగా అప్పటి నుంచి పల్లెల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో యంత్రాంగంతో పనులు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీ ఎన్నికలకు రెడీ అయింది. బీసీ రిజర్వేషన్ పెంచడానికి కులగణన చేపట్టి బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్ను అపాయింట్ చేసింది. ప్రతి పనీ పార్టీలకు తెలిసేలా పారదర్శకంగా చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే టైంకు అన్నీ సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు గ్రౌండ్‌లో అమలు చేస్తూ రిపోర్టు పంపుతున్నారు. రిజర్వేషన్‌లు ఎలా ఉంటాయోనని రాజకీయ పార్టీల్లో చర్చ జరుగుతోంది. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తారు. బ్యాలెట్ పేపర్ పై సింబల్స్ మాత్రమే ఉంటాయి. వాటిపై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులే తమకు కేటాయించిన గుర్తులు ప్రచారం చేసుకుంటారు. నిబంధనలను అనుసరించి ఇప్పుడు మొత్తం 30 గుర్తులతో బ్యాలెట్‌లు రూపొంద నున్నాయి. గత ఎలక్షన్‌లో బ్యాలెట్‌పేపర్ల కోసం ఉపయోగించిన బాక్స్‌ల రిపేర్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జడ్పీ ఆఫీస్?లో భద్రపర్చిన పోలింగ్?బాక్స్ ల్లో అదనంగా ఉన్నవాటిని వారం కింద పొరుగు జిల్లాలకు తరలించారు. పెంచిన15 గ్రామ పంచాయతీలు కలిపి జిల్లాలో మొత్తం 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో



ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లుగా 8,30,580 తేలారు. వారిలో పురుషులు 3,87,017, మహిళలు 4,43,548, ఉన్నారు. ప్రతి 600 మందికి ఒక పోలింగ్ సెంటర్ చొప్పున మొత్తం 5,053 సెంటర్లను ప్రకటించారు. ఆ లిస్టును ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో అంటించారు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తారు.

# తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

## పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):

కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):



హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఐఫోన్ 15.. రూ.26999కే.. ఫ్లిప్‌కార్డు బంపర్ ఆఫర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):



ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128 ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది. ఐఫోన్ 15 గతేడాది (2023) సెప్టెంబర్‌లోలో విడుదలైన విషయం తెలిసిందే. బ్లాక్, బ్లూ, గ్రీన్, పింక్, ఎల్లో రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఐఓఎస్ 17 వర్షన్‌పై పని చేస్తున్న ఐ-ఫోన్ 15 ఫోన్.. ఆపిల్ ఏ16 బయోనిక్ చిప్ కలిగి ఉంటుంది. 6.1 అంగుళాల సూపర్ రెటీనా ఎక్స్‌డీఆర్ ఓలెడ్ స్క్రీన్, డైనమిక్ ఐలాండ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

# పార్శిల్‌లో డెడ్‌బాడీ కేసును ఛేదించిన పోలీసులు

## అమాయకుడిని హత్య చేసిన నిందితుడు

## అన్ని కోణాల్లో కేసు

**పశ్చిమగోదావరి, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఏపీలో డెబ్‌బాడీ పార్శిల్ కేసు అనేక మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మొదట్లో సాగి తులిసి అనే మహిళ ఇంటికి డెడ్‌బాడీ పార్శిల్ రావడం తీవ్ర కలకలం రేపగా.. అసలు ఈ డెడ్ బాడీ ఎవరిది?.. ఎవరు హత్య చేశారు? అనేదానిపై పోలీసులు లోతైన విచారణ జరిపారు. చివరకు డెడ్ బాడీ ఎవరిదో గుర్తించారు. అలాగే నిందితుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే డెడ్ బాడీ గురించి పోలీసులు చేపట్టిన విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పనికోసం వచ్చిన వాడిని హతమార్చడాన్ని ఎవరూ జీర్ణించుకోలేని పరిస్థితి. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం యండగండిలో సాగి తలసి అనే మహిళ ఇంటికి పార్శిల్ వచ్చింది. దాన్ని తెరిచి చూడా అందులో ఉన్నదాన్ని చూసి సదరు మహిళ షాక్‌కు గురైంది. పార్శిల్‌గా డెడ్‌బాడీ రావడంతో మహిళ పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మృతదేహాన్ని గుర్తించడంలోనూ పోలీసులు పురోగతి సాధించారు. పార్శిల్‌గా వచ్చిన డెడ్‌బాడీ కాళ్ల గ్రామానికి చెందిన పర్లయ్యదిగా గుర్తించారు. అలాగే పర్లయ్యను హత్య చేసింది తులసి సోదరి భర్త శ్రీధర్ వర్మగా నిర్ధారించారు. ఈ క్రమంలో శ్రీధర వర్మ కోసం తీవ్రంగా గాలించిన పోలీసులు చివరకు అతడిని పట్టుకుని రహస్యంగా విచారణ చేపట్టారు. అయితే నిందుతుడు శ్రీధర్ వర్మ గురించి విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. శ్రీధర్ వర్మకు మూడు పేర్లు, ముగ్గురు భార్యలు ఉన్నట్లు తెలిసింది. శ్రీధర్ వర్మ రెండో భార్య అక్క సాగి తులసితో ఆస్థి వ్యవహారానికి సంబంధించి గొడవు నడుస్తున్నాయని.. ఈ క్రమంలో ఆమెను బెదరించడానికి పక్కా స్కెచ్‌తో పర్లయ్యను హత్య చేసి పార్శిల్‌గా పంపించినట్లు బయటపడింది. అయితే హత్య విషయంలోనూ నిందుతుడు ముందగానే పెద్ద ప్లాన్ వేసుకున్నాడు. ఇందులో భాగంగా రెండు శవపేటికలను తయారు చేయించాడు. అలాగే రోజు వారీ కూలీలైన పర్లయ్య, రాజులను పని ఇప్పిస్తానంటూ తీసుకెళ్లాడు. ముందుగా అనుకున్న ప్రకారం వారిలో ఒకరిని చంపి పార్శిల్ చేయాలని భావించాడు. అయితే రాజుకు కుటుంబసభ్యులు ఉన్నందును అతడిని చంపితే గొడవలు అవుతాయని భావించిన శ్రీధర్ వర్మ.. పర్లయ్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. పర్లయ్యకు కుటుంబసభ్యుల ఉన్నా వారు పట్టించుకోరని భావించిన శ్రీధర్.. అనుకున్న ప్రకారం పర్లయ్యను హతమార్చాడు. ఇదంతా మూడో భార్య ఇంట్లోనే జరిగినట్లు తెలుస్తోంది. మూడో భార్య ఇంట్లో పర్లయ్యను హత్య చేసి ఆపై తాను ముందు సిద్ధం చేసిపెట్టుకున్న శవపేటికలో మృతదేహాన్ని ఉంచాడు. స్వయంగా శ్రీధర్ వర్మనే కారులో పార్శిల్‌ను





తీసుకెళ్లి తులసి ఇంట్లో పెట్టి.. ఓపెన్ చేసి పరారైనట్లు స్థానికులు చెబుతున్న మాట. అయితే ఈ మొత్తం వ్యహారంలో శ్రీధర్ వర్మ మూడో భార్య ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పర్లయ్య మృతిపై కాళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా ఉన్న పర్లయ్యను ఇంత దారుణంగా హత్య చేయడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. అమాయకుడిని అన్యాయంగా చంపేశారని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే మూడో భార్య ఇంట్లో మరో శవపేటికను కూడా పోలీసులు గుర్తించారు. అసలు ఇంకో శవపేటికను శ్రీధర్ వర్మ ఎందుకు తీసుకువచ్చాడనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అలాగే నిందితుడి ఇంట్లో పోలీసులు సెర్చ్ చేయగా చేతబడి చేసే సామాగ్రి కూడా లభించడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు శ్రీధర్ వర్మ వృత్తి ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా తులసిని ఆస్తి కోసమే బెదిరించడానికి ఎలాంటి సంబంధం లేని పర్లయ్యను ఎందుకు హత్య చేశాడు అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఒకరిని హత్య చేయాలని భావించిన శ్రీధర్ వర్మ.. రెండు శవ పేటికలను ఎందుకు తయారు చేయించాడు? శ్రీధర్ వర్మ టార్గెట్ మరొకరు ఉన్నారా? కేవలం తులసిని బెదిరించడానికే ఇంత స్కెచ్ వేశాడా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు పోలీసుల విచారణకు శ్రీధర్ వర్మ సహకరించడం లేదని.. పోలీసులు వేస్తున్న ప్రశ్నలకు శ్రీధర్ వర్మ సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలుస్తోంది. మొత్తానికి డెడ్ బాడీ పార్శిల్ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ఇందులో ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

# పీవీ సింధు రిసార్ట్స్ విశేషాలివే..?

**హైదరాబాద్,డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది. సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ అల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హోటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హోటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు,జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. ఆ ఖరీదైన హోటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హోటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్-మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హోటల్ అందాల్లో కనిపిస్తుంది. చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హోటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.






# ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా మృతి పట్ల యూఎన్ జనరల్ సెక్రటరీ నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఐక్యరాజ్యసమితికి చెందిన పీస్‌కీపింగ్ దళంలో కమాండర్‌గా చేస్తున్న భారతీయ ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ నివాళి అర్పించారు. సంక్లిష్టమైన సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దు సమీపంలో .. యూఎన్ పీస్‌కీపింగ్ ఫోర్స్‌కు అమితాబ్ జా నాయకత్వం వహించారు. యూఎన్ డిస్‌ఎంగేజ్మెంట్ అబ్జర్వర్ ఫోర్స్‌కు తాత్కాలిక కమాండర్‌గా చేశారాయన. అయితే ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పట్ల సెక్రటరీ జనరల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిరియాలో అసద్ ప్రభుత్వం కూలిన సమయంలో.. యూఎన్డీఓఎఫ్‌కు యాక్టింగ్ ఫోర్స్ కమాండర్‌గా అమితాబ్ చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో డిప్యూటీ ఫోర్స్ కమాండర్‌గా చేరారు. అయితే సిరియాలో సంక్షోభం ఏర్పడిన సమయంలో ఆ దళానికి ఆయన యాక్టింగ్ చీఫ్‌గా చేశారు. యూఎన్‌డీఓఎఫ్ దళాన్ని 1974లో ఏర్పాటు చేశారు. భద్రతా మండలి ఆధ్వర్యంలో ఆ దళం .. ఇజ్రాయిల్, సిరియా సరిహద్దుల్లో కాల్పుల విమరణ చేపట్టేలా చూసుకుంటుంది. యూఎన్డీఓఎఫ్ దళంలో 201 మంది భారతీయ సైనిక సిబ్బంది ఉన్నది. ఆ దళంలో వివిధ దేశాలకు చెందిన 1117 మంది సైనికులు ఉన్నారు.




# నిత్య పెళ్లి కూతురు అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఒంటరి పురుషులను ఆకర్షించి పెళ్లి చేసుకున్న తరువాత వారిని దోచుకొని పరారవుతున్న ఓ యువతిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పూనమ్, సంజనా గుప్తా, విమలేశ్ వర్మ, ధర్మేంద్ర ప్రజాపతి నలుగురూ ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో పూనమ్ పెళ్లి కూతరులా, సంజనా ఆమెకు తల్లిలా వ్యవహరిస్తుంది. విమలేశ్, ధర్మేంద్ర ఒంటరి పురుషులు ఎక్కడ ఉన్నారా.. అని టార్గెట్స్ కోసం వెతుకుతారు. టార్గెట్ దొరకగానే అమ్మాయిని చూపిస్తామని, అందుకు రూ.1.5 లక్షలు ఫీజుగా చెల్లించాలని అంటారు. అవతలి పార్టీ అందుకు ఒప్పుకోగానే పూనమ్, సంజనాల దగ్గరికి తీసుకెళ్తారు. వారు మాట్లాడుకున్న తర్వాత ఇద్దరికి పెళ్లి జరిపిస్తారు. అనంతరం పూనమ్ పెళ్లి కొడుకుతో అతని ఇంటికి వెళ్తుంది. అక్కడ అవకాశం చిక్కేదాక అతనితో కాపురం చేస్తుంది. అవకాశం చిక్కగానే ఆ ఇంట్లోని నగదు, నగలు తీసుకుని పరారవుతుంది. ఇదే క్రమంలో తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన శంకర్ ఉపధ్యాయ్ అనే వ్యక్తిని ఈ ముఠా టార్గెట్ చేసింది. విమలేష్, ధర్మేంద్ర అతనితో మాట్లాడి పూనమ్, సంజనాలతో మాట్లాడించారు. అయితే శంకర్ ఉపాధ్యాయ్‌కి వారు తీరుపై అనుమానం కలిగింది. దాంతో రూ.1.5 లక్షలకు ముట్టజెప్పేందుకు నిరాకరించాడు. దాంతో పూనమ్ ముఠా అతడిని బెదిరించింది. తప్పుడు కేసు పెట్టి జైల్లో వేయిస్తామని హెచ్చరించింది. దాంతో తనకు ఆలోచించుకోవడానికి సమయం కావాలని చెప్పి అతడు అక్కడి నుంచి బయటపడ్డాడు. తర్వాత పోలీసులను ఆశ్రయించాడు. బాందా పోలీసులు ఆ ముఠాను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి నెట్టారు.

# పార్లమెంట్ సమీపంలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ భవనం సమీపంలో కలకలం రేగింది. ఓ వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. లోకల్ పోలీసులు, రైల్వే పోలీసులు, స్థానికులు తక్షణమే స్పందించి మంటలను ఆర్పేశారు. అతడిని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఘటనకు పాల్పడిన వ్యక్తి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బాగ్‌పట్ జిల్లాకు చెందిన జితేంద్రగా గుర్తించారు. పార్లమెంట్ సమీపంలోని రైల్వే భవన్ ఆవరణలో బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే జితేంద్ర ఎందుకు అక్కడికి వచ్చి ఆత్మహత్యాయత్నం చేశాడనే వివరాలు తెలియాల్సి ఉంది.



# ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం -ముగ్గురు మృతి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నైనిటల్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు లోయలో పడింది . ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. బస్సు 27 మంది ప్రయాణికులతో అల్మోరా నుంచి హల్ద్వానీకి వెళ్తోంది. భీమ్‌తల్ నగర సమీపంలోని రాగానే బస్సు ఓ వంపు వద్ద అదుపుతప్పి 1,500 అడుగుల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 24 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. దాదాపు 15 అంబులెన్స్‌లు ఘటనాస్థలికి చేరుకొన్నాయి. క్షతగాత్రులను రోప్‌ల సాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.

# బౌన్సర్లను పెట్టిందే రేవంత్‌రెడ్డి : రఘునందన్‌రావు

**మెదక్, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**


బౌన్సర్ల దుకాణం పెట్టిందే రేవంత్ రెడ్డి అని రఘునందన్ రావు పేర్కొన్నారు. ప్రయివేటు బౌన్సర్లను తీసుకువచ్చి నూకిపిచ్చే సంస్కృతి రాష్ట్రానికి తీసుకొచ్చిందే రేవంత్ రెడ్డి. పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు చుట్టూ బౌన్సర్లని పెట్టుకొని జనాలను పక్కకు నూకే కార్యక్రమం మొదలు పెట్టిందే రేవంత్ రెడ్డి. అల్లు అర్జున్ పంచాయితీలో బౌన్సర్లలను ఎందుకు తీసుకొస్తున్నారు? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌కు చిత్తశుద్ధి ఉంటే బౌన్సర్ల వ్యవస్థను మొత్తం రద్దు చేయమని చెప్పండి అని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# ఢిల్లీ సర్కార్‌పై చెస్ విమర్శలు

## చెస్ ప్లేయర్‌ను కలిసిన సీఎం అతిషి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (తెలంగాణ వీణ):**

ఢిల్లీ తరఫున, దేశం తరఫున ఆడి తాను పతకాలు తీసుకొచ్చినా ప్రభుత్వం తనను గుర్తించలేదని చెస్ క్రీడాకారిణి తానియా సచ్‌దేవ్ సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. ఆమె విమర్శలు చేసిన మరుసటి రోజే అంటే మంగళవారం సాయంత్రం ఢిల్లీ సీఎం అతిషి .. తానియాను తన ఇంటికి పిలిపించుకుని మాట్లాడారు.తానియా సచ్‌దేవ్ భావితరం చెస్ క్రీడాకారులకు ఆదర్శమని సీఎం అతిషి ప్రశంసించారు. తానియాతో సమావేశం అద్భుతంగా జరిగిందని, ఢిల్లీలో చెస్‌ను ప్రమోట్ చేయడంపై ఆమె తనతో కొన్ని ముఖ్యమైన అంశాలను పంచుకున్నారని అతిషి తెలిపారు. తానియాతో కలిసి పనిచేయాలని భావిస్తున్నామని, ఢిల్లీ ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు చెస్ నేర్పించడానికి సచ్‌దేవ్ నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని చూస్తున్నామని పేర్కొన్నారు. ఢిల్లీలో చెస్‌ను ప్రమోట్ చేయడానికి సంబంధించి ఆమె కొన్ని సమస్యలను తానియా తన దృష్టికి తీసుకొచ్చారని, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అతిషి తెలిపారు. తానియా సచ్‌దేవ్ భవిష్యత్తు మరింత బాగుండాలని తాను కోరుకుంటున్నానని ఆమె చెప్పారు. 2008 నుంచి తాను దేశం కోసం, ఢిల్లీ కోసం ఆడుతున్నా ఢిల్లీ సర్కారు తనను గుర్తించడం లేదని తానియా సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. ఈ క్రమంలో అతిషి ఆమెను కలిసి మాట్లాడారు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024







# 904 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ బౌలర్

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్స్‌ను సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి భారత పేసర్‌గా చరిత్రకెక్కాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడు టెస్ట్‌ల్లో బుమ్రా 21 వికెట్లు తీసిన విషయం తెలిసిందే. ఈ ప్రదర్శనతో బుమ్రా తాజాగా వెల్లడించిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. 904 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో బుమ్రా 900 ప్లస్ రేటింగ్ పాయింట్స్ అందుకోవడం ఇదే తొలిసారి. భారత్ నుంచి మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం 904 రేటింగ్ పాయింట్స్ అందుకున్నాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ తర్వాత అశ్విన్ ఈ పాయింట్స్ సాధించాడు. 8 ఏళ్ల తర్వాత బుమ్రా తాజాగా ఈ ఫీట్ అందుకున్నాడు. ఓవరాల్‌గా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 900 పాయింట్లు దాటిన 26వ ప్లేయర్‌గా బుమ్రా నిలిచాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. కగిసో రబడా, జోష్ హాజెల్ వుడ్, ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా 10వ స్థానంలో ఉన్నాడు.

# మను భాకర్ చుట్టూ వివాదం..

### ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి మినహాయింపు ప్రచారం

### మనుకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు

### తుది జాబితాను ఖరారు చేయలేదన్న క్రీడా మంత్రిత్వ శాఖ

2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ ఓ వివాదం నెలకొంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారని కొన్ని నివేదికలు రావడంతో అసలు చర్చ మొదలైంది. చాలా మంది ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేశారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఓ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఏ ఆటగాడిని మినహాయించలేదని తెలుస్తోంది. అంతకుముందు మను భాకర్ తండ్రి, రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్‌ను పరిగణించకపోవడం చాలా షాకింగ్‌గా ఉంది. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారు. అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారు" అంటూ రామ్? కిషన్ అన్నారు. మను అవార్డును పట్టించుకోలేదని మీడియాలో కథనాలు రావడంతో చర్చ మొదలైంది. తర్వాత క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని వివరించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా, ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిద్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించింది.


# మను భాకర్ చుట్టూ వివాదం..

### ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి మినహాయింపు ప్రచారం

### మనుకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు

### తుది జాబితాను ఖరారు చేయలేదన్న క్రీడా మంత్రిత్వ శాఖ

2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలతో అదరగొట్టిన భారత షూటింగ్ స్టార్ మను భాకర్ చుట్టూ ఓ వివాదం నెలకొంది. ప్రతిష్ఠాత్మక ఖేల్ రత్న అవార్డు నామినేషన్ల నుంచి ఆమెను మినహాయించారని కొన్ని నివేదికలు రావడంతో అసలు చర్చ మొదలైంది. చాలా మంది ఒలింపిక్ పతక విజేతకు తగిన గౌరవం ఇవ్వడం లేదంటూ ఆరోపణలు చేశారు. అయితే జాతీయ క్రీడా అవార్డుల తుది జాబితాను ఇంకా ఖరారు చేయలేదని యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఓ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, క్రీడా అవార్డుల నామినేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఏ ఆటగాడిని మినహాయించలేదని తెలుస్తోంది. అంతకుముందు మను భాకర్ తండ్రి, రామ్ కిషన్ భాకర్, ఈ వ్యవహారంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వీడియోలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ఖేల్ రత్న అవార్డు కోసం కమిటీ మను భాకర్‌ను పరిగణించకపోవడం చాలా షాకింగ్‌గా ఉంది. చాలా మంది మాజీ ఆటగాళ్ళు దీని గురించి మాట్లాడటానికి ప్రయత్నించారు. అయితే అధికారులు అవార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే అర్హులుగా పరిగణిస్తామని చెప్పారు" అంటూ రామ్? కిషన్ అన్నారు. మను అవార్డును పట్టించుకోలేదని మీడియాలో కథనాలు రావడంతో చర్చ మొదలైంది. తర్వాత క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు మను భాకర్ అసలు నామినేషన్ దాఖలు చేయలేదని, అవార్డులకు పరిగణనలోకి తీసుకోవాలంటే తప్పకుండా దరఖాస్తు చేయాలని వివరించారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మను భాకర్ సంచలన ప్రదర్శన చేసింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళా షూటర్‌గా, ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. ఆమె ఉమెన్స్ ఇండివిద్యువల్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్యం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మరో కాంస్యం సాధించింది.






# ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నమైంది

## నా వరకు నేనే ఎప్పటికీ విలువైన ఆటగాడిని

## టీమ్ఇండియా ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

టీమ్ఇండియా ఆల్?రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత చెన్నైలోని ఇంటి వద్దే ఉంటు, పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. తాజాగా పాల్గొన్న ఓ కార్యక్రమంలో తన పుస్తకం 'ఐ హేవ్ ద స్ట్రీట్స్: ఎ కుట్టీ క్రికెట్ స్టోరీ' లోని విశేషాలను షేర్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తన క్రికెట్ ప్రపంచంలో తానే సూపర్ స్టార్‌నని అశ్విన్ వ్యాఖ్యానించాడు.జట్టులో కొందరు ఆటగాళ్లనే గుర్తించడంపై కూడా అతడు స్పందించాడు. 'నిజానికి కొన్నేళ్ల నుంచి నేను మార్చాలి అనుకుంటున్న విషయం ఒకటి ఉంది. భారత క్రికెట్ గురించి మాట్లాడే సమయంలో చాలామంది ప్రతీసారి ఓ విషయాన్ని ప్రస్తావిస్తుంటారు. వారు కొన్నేళ్ల నుంచి రోహిత్, కోహ్లి గురించే మాట్లాడుతుంటారు. నా చిన్నప్పుడు నేను కూడా సచిన్ గురించి ఎక్కువగా చెప్పేవాడిని. ఇతర సెలబ్రిటీలు, సూపర్ స్టార్ల గురించి కూడా అలాగే చేసేవాడిని. కానీ, ఇక్కడే నేను ప్రతి ఒక్కరికీ ఓ సందేశం చెప్పాలనుకొంటున్నాను. జట్టులో మిగిలిన ఆటగాళ్లంతా ఒకే విధంగా వ్యవహరించరు. కాబట్టే వీళ్లు గొప్ప ఆటగాళ్లయ్యారని చాలామంది భావిస్తుంటారు. అది తప్పు. ఎందుకంటే ఎవరి ఆట వారిదే. ఇది ఆట. నా వరకు, నా తల్లిదండ్రుల జీవితాల్లో నేను ఎంవీపీని. అది రోహిత్ లేదా విరాట్ మరింకెవరో బయటివారు కాదు. అలానే ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నమైంది. నా వరకు నేనే ఎప్పటికీ విలువైన ఆటగాడిని' అని అశ్విన్? పేర్కొన్నాడు. 2018లో ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఇయాన్ వార్డ్‌తో తాను మాస్టర్ క్లాస్ కార్యక్రమం చేయడం అప్పటి కోచ్ రవిశాస్త్రికి నచ్చలేదని అశ్విన్ చెప్పాడు. నాడు ఆ కార్యక్రమంలో క్యారమ్ బాల్ సహా వివిధ ట్రిక్స్‌పై చర్చించినట్లు పేర్కొన్నాడు. 'నాడు మాస్టర్ క్లాస్ చేసినందుకు రవిశాస్త్రి నా మీద కోప్పడ్డాడు. దానికి తనవైపు నుంచి కూడా ఓ పాయింట్ ఉంది. కానీ, నేను ఎప్పుడూ ట్రిక్స్ చెప్పే విషయంలో అభద్రతా భావానికి గురికాలేదు. ఆటలో రెండు విషయాలే ఉంటాయని అనుకుంటాను. మన టాలెంట్?తో సత్తాచాటడం లేదా, ప్రత్యర్థి విసిరే సవాళ్లకు స్పందించడం. నాకు వచ్చింది చేయడాన్నే నమ్ముతాను' అని అశ్విన్ పేర్కొన్నాడు.










## క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు : త్రిష

'క్రిస్మస్ రోజున నా కుమారుడు చనిపోయాడు' అంటూ ప్రముఖ నటి త్రిష పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. అసలు విషయం ఏంటంటే.. త్రిష పెంపుడు శునకం జోరో బుధవారం తెల్లవారుజామున మరణించింది. గత 12 (2012 నుంచి) ఏళ్లుగా ఆ శునకం త్రిష వద్దే ఉంటోంది. దానికి జోరో అని ముద్దుగా పేరు పెట్టింది. దాన్ని కన్నబిడ్డలా చూసుకుంటోంది. దురదృష్టవశాత్తూ ఆ శునకం ఇవాళ తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. ఈ విచారకరమైన వార్తను త్రిష ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకుంటూ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 'క్రిస్మస్ రోజు వేకువజామున నా కుమారుడు జోరో మరణించాడు. నా గురించి తెలిసిన వారికి తెలుసు జోరో లేకపోతే నా లైఫ్ శూన్యంతో సమానం అని. నేను, నా ఫ్యామిలీ ఇప్పుడు చాలా బాధలో ఉన్నాము. ఈ షాక్ నుంచి కోలుకోవడానికి నాకు కొంత సమయం పడుతుంది. సినిమాల నుంచి కాస్త విరామం తీసుకుంటున్నా. కొన్ని రోజుల వరకూ అందుబాటులో ఉండను' అంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. ఈ మేరకు జోరో ఫొటోలను కూడా పంచుకుంది. ప్రస్తుతం త్రిష పోస్ట్ వైరల్ అవుతోంది.

## నేడు సీఎంను కలుస్తాం : నిర్మాత దిల్‌రాజ్




ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయాలై కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను బుధవారం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి పరామర్శించారు. కుటుంబసభ్యులు, డాక్టర్లతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ.. ఇండస్ట్రీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరాం. ఇవాళ ఉదయమే అపాయింట్‌మెంట్‌పై స్పష్టత వచ్చింది. నటులు, నిర్మాతలు, డైరెక్టర్లతో రేపు ఉదయం 10 గంటలకు సీఎంను కలుస్తామన్నారు. ఎఫ్‌డీసీ తరపున ఈ సమావేశం నిర్వహిస్తున్నాం. ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండాలని సీఎం అడిగారు. ఈ నేపథ్యంలో పోలీస్ టవర్స్‌లో సీఎంతో సమావేశమవుతామని దిల్ రాజు తెలిపారు.

## క్రిస్మస్ తాతా వేషంలో నితిన్




టాలీవుడ్ యాక్టర్ నితిన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం రాబిన్‌హుడ్. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా నేడే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. పలు కారణాల విడుదల వాయిదా పడ్డది. అయితే మూవీ లవర్స్‌లో జోష్ నింపేందుకు రాబిన్ హుడ్ లుక్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. క్రిస్మస్ తాతగా మారిపోయి గిఫ్టులు పంచుతున్నాడు నితిన్. శాంటా లుక్‌లో ఉన్న నితిన్ ఓ చిన్నారికి క్రిస్మస్ కానుకను అందిస్తున్నాడు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అనివార్య కారణాల వల్ల రాబిన్ హుడ్ డిసెంబర్ 25న విడుదల కావడం లేదు. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్టు వార్తలు వస్తుండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ ఏజెంట్ జాన్ స్నో పాత్రలో కనిపించబోతున్నారు. రాబిన్ హుడ్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తుండగా, జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షేర్ చేసిన గ్లింప్స్ వీడియోలో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ నితిన్ చెబుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.

## మా అధ్యక్షుడు కీలక నిర్ణయం

### సభ్యులకు కీలక సూచనలు చేసిన మంచు విష్ణు

హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట, అల్లు అర్జున్ అంశాలు ఇప్పుడు సినీ పరిశ్రమను కుదిపేస్తున్నాయి. ఈ ఘటనల తర్వాత సినిమా వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ నేపథ్యంలో తెలంగాణలో సినీ పరిశ్రమ సంక్షోభంలో పడే పరిస్థితి నెలకొంది. ఇలాంటి సమయంలో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) సభ్యులకు అధ్యక్షుడు మంచు విష్ణు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎదిగిందని మా అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. మన కళాకారులు ఎల్లప్పుడూ అన్ని ప్రభుత్వాల ప్రజాప్రతినిధులతో అనుబంధం, సాన్నిహిత్య సంబంధాలు కలిగి ఉంటారని తెలిపారు. గతంలో వివిధ ప్రభుత్వాల మద్దతుతోనే చిత్ర పరిశ్రమ ఎంతో ఎగిందని చెప్పారు. హైదరాబాద్‌లో తెలుగు సినీ పరిశ్రమ స్థిరపడటానికి అప్పటి సీఎం చెన్నారెడ్డి అందించిన ప్రోత్సాహం అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఈ విధంగా, ప్రతి ప్రభుత్వంతో మన పరిశ్రమకు ఎల్లప్పుడూ సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, సభ్యులందరూ సున్నితమైన విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలను బహిరంగంగా ప్రకటించవద్దని మా సభ్యులను మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. వివాదాస్పద అంశాల్లో పక్షాలు తీసుకోవద్దని సూచించారు. కొన్ని సమస్యలు వ్యక్తిగతమైనవని, మరికొన్ని విషాదకరమైనవని చెప్పారు. వాటిపై చట్టం తన దారిలో తను న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. అలాంటి అంశాలపై మాట్లాడటం వల్ల అది సమస్యలను పరిష్కరించడానికి బదులుగా, సంబంధిత వ్యక్తులకు మరింత నష్టం కలిగించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సమయంలో మనకు సహనం, సానుభూతి, ఐకమత్యం అవసరమని అన్నారు. తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఓ పెద్ద కుటుంబమనే సంగతి గుర్తుంచుకుందామన్నారు. ఏ సమస్యలు వచ్చినా, మనమంతా కలిసి ఎదుర్కొందామని చెప్పారు.





## ఇలా చేస్తే ఎలా కిర్తీ

## కిర్తీ ఆఫర్‌కు అభిమానికి ఫిదా..

కీర్తి సురేష్-వరుణ్ ధావన్ జంటగా నటించిన 'బేబీ జాన్' చిత్రం బుధవారం (డిసెంబర్ 25) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సౌత్‌లో స్టార్ హీరోయిన్ హోదా తెచ్చుకున్న కీర్తి సురేష్ చేసిన తొలి బాలీవుడ్ చిత్రం ఇదే కావడం విశేషం. దీంతో కీర్తి సురేష్ ఫ్యాన్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఈ సినిమా కోసం ఎదురుచూశారు. అందులోనూ ఇప్పటికీ ఈ సినిమాలోని 'నైన్ మాటక్క' సాంగ్ బాగా వైరల్ అయింది. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఈ పాటే కనిపిస్తుంది. ఈ చిత్రం ప్రమోషన్స్ కోసం వరుణ్ ధావన్‌తో కలిసి కీర్తి సురేష్ ముంబై మొత్తం చుట్టేసింది. పలు టీవీ షోలకి కూడా వెళ్లింది. ఇటీవల ఫేమస్ కపిల్ శర్మ షోలో కూడా కీర్తి సురేష్ సందడి చేసింది. ఆ షోకి సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కీర్తి సురేష్‌తో మాట్లాడేందుకు ఓ ఫ్యాన్ స్టేజ్ మీదకి వచ్చాడు. అతని హెయిర్ చూసి ఏది ఇలా చెయ్ అంటూ రజినీ కాంత్ స్టయిల్లో జుట్టు ఎగరేసింది కీర్తి. సేమ్ అలానే ఆ ఫ్యాన్ కూడా చేశాడు. దీంతో ఎంత స్టయిల్‌గా ఉంది అంటూ కీర్తి అనగానే ఆ అభిమాని తెగ సిగ్గుపడిపోయాడు. చూడు చూడు ఎంత సిగ్గుపడుతున్నాడో అంటూ మరో హీరోయిన్ వామికా గబ్బి అంది. దీనికి మరి ఫ్యాన్ కదా ఆ మాత్రం ఉంటుంది అంటూ ఆ అభిమాని అన్నాడు. ఇంతలో సరే అంత దూరంగా నిల్చున్నావ్ దగ్గరికి రా అంటూ కీర్తి పిలిచింది. ఇదంతా చూసి వెంటనే కపిల్ లేచి.. ఆ ఫ్యాన్ హార్ట్‌పైన చేయిపెట్టి ఎంత ఫాస్ట్‌గా కొట్టుకుంటుందో అన్నాడు. దీంతో కీర్తి సురేష్ స్వయంగా వచ్చి తన అభిమాని గుండెపై చేయి పెట్టి దిల్ దడఖ్‌నా అంటూ క్యూట్‌గా అంది. ఇది చాలా.. ఇంకేమన్నా చెప్పాలా అని కీర్తి సురేష్ అనగానే వద్దువద్దు ఈ మూమెంట్‌లోనే అతనికి నాలుగేళ్లు గడిచిపోతాయ్ అంటూ కపిల్ సరదాగా అన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు బేబీ జాన్ సినిమాకి పాజిటివ్ రివ్యూలు వస్తున్నాయి. వరుణ్ ధావన్ యాక్షన్, కీర్తి సురేష్ యాక్టింగ్, వామికా గబ్బి అందం అదిరిపోయాయ్ అంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా సల్మాన్ ఖాన్ కేమియో కూడా చాలా బావుందంటూ టాక్ వస్తుంది. మొత్తానికి కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ సినిమాతోనే మంచి హిట్టు అందుకుందన్నమాట.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written